నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
17 ఏప్రిల్
2024
పేజీలు 8

# గుంటూరు పల్నాడు


## కోట్లాది రూపాయలు తీసుకున్న మాట
# వాస్తవం కాదా

- మంత్రి విడుదల రజిని నాకు సీటు ఇప్పిస్తానన్నారు..
- మల్లెల రాజేష్ నాయుడు విమర్శ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మంత్రి విడుదల రజిని చిలకలూరిపేట సీట్ ఇప్పిస్తానని కోట్లాది రూపాయల తీసుకున్నమాట వాస్తవం కాదా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు మల్లెల రాజేష్ నాయుడు ప్రశ్నించారు. మంగళవారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మిగతా 2వ పేజీలో

## జగనన్నను మళ్లీ
# సీఎంగా చేసుకుందాం

- పేదలంతా ఒక్కట్కె జగనన్నకు మద్దతు పలకాలి
- చంద్రబాబుకు ఓటు వేస్తే భవిష్యత్తుకు సమాధే
- నయవంచకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో**

సమాజంలో అత్యధిక శాతం ఉన్న పేద వర్గాలకు న్యాయం జరగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 18వ డివిజన్ పట్నంబజారు ఇసుక డొంక ప్రాంతంలో మంగళవారం మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పెత్తందారులంతా తమ ముసుగులు తీసేసి ఒక్కటయ్యారని చెప్పారు. పేదలకు, పెత్తందారులకు మధ్య మిగతా 2వ పేజీలో




# జనసేనకు హైకోర్టులో ఊరట

### గ్లాసు గుర్తు జనసేనకే
### గుర్తు కేటాయింపుపై దాఖలైన పిటిషన్ కొట్టివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జనసేనకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆ పార్టీకే గ్లాస్ గుర్తు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేసింది. జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గాజు గ్లాస్ గుర్తు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) ఫౌండర్ ప్రెసిడెంట్ వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. ఇరుపక్షాల వాదనలు విని ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. తాజాగా గ్లాస్ గుర్తును జనసేనకే కేటాయిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. గుర్తు కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది.

## గుంటూరు తూర్పు, పశ్చిమలో నామినేషన్ల
# స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

### నగర కమిషనర్ కీర్తి చేకూరి వెల్లడి
### 18 నుండి నామినేషన్ స్వీకరణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు సంబందించి ఈ నెల 18 నుండి నామినేషన్స్ స్వీకరణకు జిఎంసి ప్రధాన కార్యాలయంలో తగిన ఏర్పాట్లు చేశామని నగర కమిషనర్ %ు% తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ %ు% ఆర్ఓ మాట్లాడుతూ, 2024 సాదారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు ఈ నెల 18 (గురువారం) నుండి గుంటూరు తూర్పు, మిగతా 2వ పేజీలో





# వైసీపీలో చేరిన చింతలపూడి బ్రదర్స్

- వైసీపీ సిద్ధాంతాలు నచ్చాయి
- పార్టీ గెలుపు కోసం కృషి చేస్తాం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్**

పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు డాక్టర్ చింతలపూడి శ్రీనివాసరావు అశోక్ కుమార్ బస్సు యాత్ర విరామంలో సీఎం జగన్ సమక్షంలో మంగళవారం వైసీపీలో చేరారు. చింతలపూడి శ్రీనివాసరావు 2019లో జనసేన నుంచి గురజాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టామన్నారు. మమ్మల్ని నమ్మి మాకు టికెట్ ఇచ్చిన పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన రుణం తీర్చుకోలేనిదన్నారు. గురజాల నియోజకవర్గం లో నాలుగు మండలాల ప్రజలు మమ్మల్ని ఆదరించిన నాయకులకు కార్యకర్తలకు మా ధన్యవాదాలు అన్నారు. మీ ఆదర అభిమానాలు వెలకట్టలేనివి, మరువలేనివి ఈరోజు వైసిపి జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో మిగతా 2వ పేజీలో

## డ్వాక్రా బృందాలను ప్రభావితం చేసేలా నిర్ణయాలు వద్దు

**అధికారులను ఆదేశించిన ఈసీ**

*గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో*




ఏపీలో ఉన్న డ్వాక్రా బృందాలను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్ట వద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న దృష్ట్యా ఎస్‌హెచ్‌జీ బృందాలను ప్రభావితం చేసేలా నిర్ణయాలు వద్దని ఆయన ప్రభుత్వ ఉన్నతాధికారులకు సూచించారు. ఈమేరకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది స్వయం సహాయక బృందాలను ప్రభావితం చేసేలా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టొద్దని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా, బృందంగా డ్వాక్రా సంఘాలను రాజకీయంగా ప్రభావితం చేసే నిర్ణయాలు వద్దని తేల్చి చెప్పారు. అవగాహన పేరుతో సమావేశాల నిర్వహణ, సర్వే తదితర కార్యక్రమాలు నిర్వహించకూడదని సెర్ప్ సీఈవో, మెప్మా మిషన్ డైరెక్టర్‌లకు ఆదేశాలిచ్చారు.

## వైసీపీలో చేరిన చింతలపూడి బ్రదర్స్

(మొదటి పేజీ తరువాయి)



చేరటం జరిగిందని మీకు పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. మీ ఆదరాభిమానాలు మాపై ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా మిమ్మల్ని కోరుకుంటున్నామన్నారు. మా శ్రేయోభిలాషులు, మిత్రులు, బంధువులు, అభిమానులు సహకరించాలని మా చేరుకును నియోజకవర్గ ప్రజలు పెద్ద మనసుతో ఆశీర్వదించి ఆదరించి జయప్రదం చేయాలని విన్నవించు కుంటున్నామన్నారు. మా ట్రస్టు కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా ముందు ముందు ఇలానే కొనసాగుతాయని అందరికీ పత్రికాముఖంగా తెలియజేస్తున్నా మన్నారు. వైసీపీ పార్టీలో చేరిన జనసేన నాయకులు మందపాటి దుర్గారావు, టీడీపీ నేతలు గుంటుపల్లి రామారావు,యన్ పేరయ్య,తదితరులు వైసీపీలో చేరడం జరిగింది.

## గుంటూరు తూర్పు, పశ్చిమలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ నియోజకవర్గాలకు సంబందించి నామినేషన్ల స్వీకరణకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి కమిషనర్ చాంబర్ లో, పశ్చిమ నియోజకవర్గానికి సంబందించి సిటి ప్లానర్ చాంబర్ లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు తీసుకుంటారని తెలిపారు. నామినేషన్లు వేసే అభ్యర్ధులకు కమిషనర్ చాంబర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో నామినేషన్ ఫారాలు అందించడం, ఫారాలు నింపే అంశాలు తెలియచేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లను ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు ఈ నెల 18 నుండి 25 వరకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకోవడం జరుగుతుందని, సెలవు రోజుల్లో నామినేషన్లు తీసుకోబోమని తెలిపారు. నామినేషన్ ఫారాలు తీసుకునే సమయంలోనే ప్రతి ఒక్కరికీ చెక్ లిస్టు ఇస్తున్నామని, అందుకు తగిన విధంగా నామినేషన్ ఫారాలు పూర్తి చేసి ఇవ్వడం ద్వారా నామినేషన్లు రిజెక్ట్ కాకుండా ఉంటాయని తెలిపారు. 25 వ తేదీ వరకు అందిన నామినేషన్లను ఎన్నికల కమిషన్ నిర్దేశిత షెడ్యూల్ మేరకు 26వ తేదీ పరిశీలన చేస్తామని, 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. మే 13 న పోలింగ్, జూన్ 6న ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో బీసీలకు తీరని ద్రోహం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలకు తీరని ద్రోహం చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 33వ డివిజన్ లోని దేవాపురంలో జరిగిన జయహో బిసి ముగింపు సభలో జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర , పెమ్మసాని రవి, తాళ్ల వెంకటేష్, నిమ్మల శేషయ్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ మరోసారి రానున్న ఎన్నికల్లో మోసం చేసి ముఖ్యమంత్రి అయ్యేందుకు జగన్మోహన్‌రెడ్డి

**గళ్ళా మాధవి**

ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నాలుగున్నరే ళ్లలో బీసీలకు సీఎం జగన్ చేసిన మేలేంటో చెప్పాలని డిమాండు చేశారు. రిజర్వేషన్లలో కూడా కోత విధించారని ఆరోపించారు. సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి బీసీల నోట్లో వైసీపీ ప్రభుత్వం మట్టి కొట్టిందని మండిపడ్డారు. బీసీల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటుచేసారని, అదే కోవలో చంద్ర బాబు అనేక పథకాలు, పదవులతో గౌరవం కల్పించారన్నారు. బీసీలకు తగిన న్యాయం దక్కాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి పేరయ్య, అడక శ్రీనివాస్,ఈశ్వర్, కన్నా రజిని, ఆళ్ల హరి , పోపూరి నరేంద్ర, చంద్రగిరి బాబు, చింతకాయల శివ, అలివేలమ్మ,వినోద్,గోపి తదితరులు పాల్గొన్నారు. గుంటూరు నగరంలోని గొట్టిపాటి కళ్యాణ మండపం నందు విశ్రాంత ఉద్యగుల, గుంటూరు సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని చంద్రశేఖర్ పెమ్మసాని శ్రీ రత్న తో కలిసి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పాల్గొన్నారు.

# జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న ఈ ఎన్నికల్లో పేదలంతా ఒక్కట్కై తమకు మేలు చేసే జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు. చంద్రబాబుకు ఓటు వేస్తే.. మన భవిష్యత్తును మనమే సమాధి చేసుకున్నట్లు అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం చంద్రబాబునాయుడు ఎన్ని అబద్దాలైనా ఆడతారని దుయ్యబట్టారు. 2014లో ఇదే కూటమి ఎన్నో తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, గెలిచాక తెప్ప తగలేసినట్టు వాగ్దానాలన్నీ మూట కట్టి మూలన పడేసిందన్నారు. అటువంటి నయవంచకుల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

**వైఎస్సార్ సీపీ హయాంలోనే నగర అభివృద్ధి**

సమావేశంలో వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఐదేళ్లలోనే నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు నిర్మాణం చేశామని, టీడీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలివేసిన గాంధీ పార్కును అభివృద్ధి చేసి, సుందర నందనవనంగా తీర్చిదిద్దామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో శిల్పారామం అభివృద్ధి చేసి ప్రారంభించామన్నారు. కోట్లాది రూపాయలతో కూరగాయల మార్కెట్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి సమపాళ్లలో జరగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**రజినమ్మకు అపూర్వ స్వాగతం పలికిన మార్వాడీ మహిళలు**

మనతో మన రజినమ్మ కార్యక్రమంలో భాగంగా మంత్రి రజిని 18వ డివిజన్ ఆర్.అగ్రహారం మెయిన్‌రోడ్డు, ఇసుక వాగు వీధి, శివాలయం బజారు, నరసింహస్వామి గుడి రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మార్వాడీ కుటుంబాల నుంచి మంత్రి రజినమ్మకు అపూర్వ ఆదరణ లభించింది. మార్వాడీ మహిళలు మంత్రి రజినికి ఎదురేగి స్వాగతం పలికారు. మంత్రి వారిని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, మార్వాడీ సంఘ నాయకులు అమృత్ రాజ్, మహావీర్, వినోద్, వైఎస్సార్ సీపీ నాయకులు నూనె కిషోర్, ఉడతా మహేష్, వైఎస్సార్ సీపీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలు తీసుకున్నమాట వాస్తవం కాదా

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. వైసీపీ పార్టీలో నాకు అన్యాయం జరగటం వలనే పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమించడం సంతోషంగా ఉందని చెప్పారు. వైసీపీ అధినేత ఎమ్మెల్యేలు ను మార్చి మార్చి గుంటూరు వారిని చిలకలూరిపేట కు అక్కడినుంచి ఇక్కడకు పంపడం చూస్తే వైసీపీ ఎంత దుర్భర స్థితిలో ఉందొ అర్ధమవుతుందో తెలుస్తుందన్నారు. మంత్రి విడుదల రజని గెలుపుకు తాను ఎంతో కృషి చేశానో ఆమెకు తెలుసు అన్నారు.

**నేను చెయ్యలేదని చెప్పే దమ్ముందా అంటూ రజనికి సవాల్ విసిరారు...**

జగనన్న కాలనిలో భూముల కొనుగోలు విషయంలో కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 227 ఎకరాల గ్రానైట్ జగన్ మోహన్ రెడ్డి అనుచరులకు రజిని ఇప్పించిన మాటా వాస్తవం కాదా. అని ప్రశ్నించారు. సొంత ఇళ్ళు కట్టుకోవడం కోసం ప్రభుత్వ అధికారులను పిలిచి డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవం కాదా. అది ఘాటుగా విమర్శించారు. చిలకలూరిపేటలో మద్యం దుకాణాలు నడిపిన ఏకైక మంత్రి గా ఎమ్మెల్యే గా విడుదల రజిని చరిత్రలో నిలిచిపోతుందన్నారు. గత ఎన్నికల సమయంలో పరుల సహాయంతో డబ్బులు తీసుకొని, గెలిచిన తర్వాత నేడు మంత్రి పదవి ద్వారా కోట్లాది రూపాయల భూములు, డబ్బు, బంగారం ఎక్కడినుంచి వచ్చాయో ప్రజలకు చెప్పే దమ్ము ధైర్యం ఉందా అంటూ విడుదల ప్రశ్నించారు. చిలకలూరిపేట లో ఆర్యవైశ్య వ్యాపారులను బెదిరించి కోట్లాది రూపాయల వసూళ్లు చేసినది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చిలకలూరిపేట లో బిసి భవన్, కాపు భవన్ పేరుచెప్పి ఇంతవరకు వాటి పనులు ఏవీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయనిపరిస్థితి నెలకొందన్నారు. వైసీపీ సిద్ధం సభలకు చిలకలూరిపేట నుంచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందనీ చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వ్యాపారులు, బిల్డర్స్, మార్వాడీలు ,బిసిలు, ఎస్సిలు, ఎస్టీలు,ప్రతి ఓటరును టీడీపీ అభ్యర్థి గల్లా మాధవిని గెలిపించాలని ఆయన కోరారు. గత5సం. లుగా ముఖ్యమంత్రి తాడేపల్లి కోట దాటి రాని వ్యక్తి నేడు ఎన్నికలు రాగానే మరలా మోసం చేయడానికి సిద్ధం సభలు పెట్టి బయటకు వస్తున్నారు. విడుదల రజని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతుంటే, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సైతం నాకు ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ఇచ్చిన వైసీపీ నుంచి బయటకు వచ్చాను. చిట్టచివరకు సమాజంలో నాల్గవ స్తంభంగా ఉన్న మీడియాను సైతం ఆంక్షలను పెట్టి అణగదొక్కిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వాలంటీర్స్ ముసుగులో నిరుద్యోగ యువతను సర్వనాశనం చేసిన వైసీపీ అధినేత జగన్ రెడ్డి. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయం ఖాయం. రాగానే విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు చర్యలు తీసుకుంటామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందిస్తాం. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై యువత జాగ్రత్తగా ఉండాలని లేనిపక్షంలో రాష్ట్రం తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు.

# వైసీపీలో చేరిన 32వ వార్డు తెదేపా నాయకులు



తెనాలి,మేజర్ న్యూస్: గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టిన జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేయాలని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. 32వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆ వార్డు తెదేపా నాయకులు షేక్ జిలాని,కె.నవీన్, షేక్ ఆసీఫ్, ఆశీర్వా దం,ే ఎక్ మహబూబ్, షేక్ మాలిన్, కె.సంధ్య తదితరులు తెదేపాను వీడి వైసీపీ నాయకులు మట్లపూడి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శివకుమార్ సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని అలాంటి వాటిని ప్రజలు నమొద్దన్నారు. వైఎస్సార్సీపీ తెనాలి నియోజకవర్గ పరిశీలకులు మందపాటి శేషగిరిరావు,లీడ్ క్యాప్ చైర్మన్ సురేంద్ర మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే శివకుమార్ ముందంజలో ఉన్నారని,ఆయనను 2024లో ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్,వైఎస్సార్సీపీ క్లస్టర్ 1,2 అధ్యక్షులు మద్దాలి శేషాచలం,షేక్ దుబాయ్ బాబు,కౌన్సిలర్లు పేరం సంజీవరెడ్డి,గుంటూరు కోటేశ్వరరావు,పార్టీ నాయకులు ఈద్గా గౌస్, కోగంటి ఆషా, రావి సాంబశివరావు,మేకల రవికుమార్, బడుగు యేసుబాబు,పరుచూరి నల్లయ్య, చెరుకూరి సురేష్, జిలాని,బొమ్మా నాగిరెడ్డి,కాళిదాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ కలిసినప్పుడే జగన్ ఓటమి ఖాయమైంది : జీవీ ఆంజనేయులు

వినుకొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కలిసినప్పుడే జగన్ ఓటమి ఖాయమైందని కూటమి వినుకొండ అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఆ పొత్తు ప్రకటన రోజే రాష్ట్రంలో జగన్ రెడ్డి హత్యా రాజకీయాలకు కూడా కాలం చెల్లిందన్నారు. ఆ విషయం ముందే గ్రహించి చిత్తుచిత్తుగా ఓడిపోతున్నానే భయంతో జగన్‌రెడ్డి... చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. మంగళవారం వినుకొండ మండలం నీలగంగారంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మరియు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్ తో కలసిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు జీవీ ఆంజనేయులు. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని భరోసా కల్పించారు. అనంతరం జరిగిన సభలో గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడిన జీవీ చంద్రబాబును జైలుకు పంపకపోతే పది సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదనే నాడు దుర్మార్గంగా చంద్రబాబును జైలులో పెట్టారన్నారు. గత ఎన్నికల్లో వారిని గెలిపించిన కోడికత్తి నాటకం, బాబాయిని హత్య వంటివేం లేకపోవడం కూడా ప్రస్తుతం జగన్‌రెడ్డిగా ఇబ్బందిగా మారినట్లుందని ఎద్దేవా చేశారు. నిజానికి వివేకా హత్య కేసులో సీఎం జగన్‌రెడ్డి పాత్ర కూడా ఉందన్న జీవీఎంపీ అవినాష్‌రెడ్డి దోషి అని సీబీఐనే తేల్చిందని, ఈ పరిస్థితుల్లో నాడు చంద్రబాబుపై నిందలు వేసినవీరంతా మొహాలు ఎక్కడ పెట్టు కుంటారని ప్రశ్నించారు. ప్రజలు ఇవన్నీ గమనించబట్టే తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి 165 సీట్లతో అధికారంలోకి రాబోతుందని జోస్యం చెప్పారు జీవీ. స్థానిక ఎమ్మెల్యే బొల్లా విష యానికి వస్తే అతడి అహంకారం నెత్తికెక్కి జీవీ చేసిన అభివృద్ధి ఎక్కడుందంటున్నారన్నారు. ఒకసారి కళ్లు కిందకు దించి చూస్తే తాను చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు . తొడలు కొట్టడం, మీసాలు తిప్పడం తప్ప అభివృద్ధి ధ్యాస లేని చిల్లరడ్రామా ఆర్టిస్ బొల్లా అని చురకలు వేశారు జీవీ. పోలీసుల అండ చూసుకొని విర్రవీగుతున్న బొల్లా కథేంటో నెల ఆగితే తేలుస్తానని హెచ్చరించారు. పేదల బొక్కుతున్న



దొంగ, గుండ్లకమ్మ ఇసుక అమ్ముకుంటున్న స్మగ్లర్ బొల్లా అని మండిపడ్డారు. ఇసుక మీద ఏరోజైనా ప్రభుత్వానికి ఒక్క రూపాయి అయినా కట్టారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం మాట తప్పి ఆ పేరునే లక్షకోట్లు దోచుకున్న జగన్‌రెడ్డికి, అన్ బెల్ట్ షాపుల్లో కమీషన్లు ఏరుకుంటున్న బొల్లాకు ప్రజల్ని ఓటడిగే అర్హతే లేదన్నారు. బొల్లా ఎమ్మెల్యే అయ్యాకే వినుకొండలో ఎక్కడ చూసినా గంజాయి, గుట్కా ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయని ధ్వజమెత్తారు జీవీ. వినుకొండ నియోజకవర్గంలో 3 వేల బెల్టు షాపులతో బొల్లా నెలకు రూ.3 కోట్ల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అతడి అవినీతి, దుర్మార్గాలను కోర్టు ముందు అన్ని సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టి జైలుకు పంపడం మాత్రం ఖాయమని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఓటమి తర్వాత బొల్లా నియోజకవర్గం వదిలి పారిపోవడమో, బీజేపీ, జనసేన శరణుకోరడమో ఖాయంగా కనిపిస్తుందన్నారు జీవీ. ఆ కబ్జాకోరు, దోపిడీదారుడుని రానివ్వొద్దని జనసేన, బీజేపీ నేతలకు చెబుతాన్నారు. బొల్లాని నమ్మి మోసపోయినవారెవరూ మళ్లీ అతడి ఉచ్చులో చిక్కుకోవద్దని కోరారు. ఎట్టిపరిస్థితుల్లో వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేసి బొల్లాపల్లి మండలానికి సాగునీటిని అందిస్తామన్నారు. పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తి చేసి ప్రతి బజార్‌కి, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటిని అందించి అక్కాచెల్లెమ్మల రుణం తీర్చుకుంటా అని హామీఇచ్చారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే అర్హులైన ప్రతిఒక్కరికీ రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. పింఛను అర్హత వయసును 60 నుంచి 50 ఏళ్లకు తగ్గించి ఇవ్వబోతున్నారని.. తద్వారా కొత్తగా 50 లక్షలమంది పింఛన్లు అందుకోబోతున్నారని అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛను అందించబోతున్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లలో వినుకొండ చెరువును తప్ప నియో జకవర్గంలో ఏ చెరువును కూడా ఎమ్మెల్యే బొల్లా నింపలేకపోయా రని మండిపడ్డారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో స్థానిక కుంటకు ఎన్ఎస్పీ కాల్వ ద్వారా నీరు తీసుకొచ్చి మంచినీరు అంది ంచేలా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ అవినీతి మరక లేకుండా ప్రజల గురించి ఆలోచి ంచే మంచివ్యక్తులు ఎంపీ లావు, జీవీని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించా లని కోరారు. వినుకొండకు ఎమ్మె ల్యేలుగా చేసిన పదిమంది ఎవరి స్థాయి లో వారు నియోజవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తే బొల్లా ఒక్కడే ఆ పదవికే కళంకం తెచ్చాడని దు య్యబట్టారు. ప్రజలను ఇంత అగౌరవంగా, అహంకారంతో మాట్లాడిన ఎమ్మెల్యేలు ఎవరూ లేరన్నారు కేంద్ర ప్రభుత్వ నిధులతో కట్టిన ఆరోగ్య భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాలు తానే కట్టినట్లు, జీవీ, మక్కెన చేసిన అభివృద్ధి కూడా తానే చేసినట్లు బొల్లా చెప్పుకుంటు న్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా బొల్లా సీఎం జగన్‌ను అడిగి, ప్రభుత్వం నుంచి తెచ్చిన నిధులు, పథకాలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంజనేయులు. తాను ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారాలు చేశామ న్నారు. పార్టీలు మారానని తనను ఉద్దేశించి బొల్లా మాట్లాడటం సిగ్గుచేటని.. ఆయనే 4పార్టీలు మారారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఐదో పార్టీని చూసుకుంటారని ఎద్దేవా చేశారు. ముందు అధికారం పోయిన తర్వాత అతడి పరిస్థితేంటో ఆలోచించాలని సూచించారు. ప్రజల్ని పీడించుకు తిన్నవాళ్లు ఎంతగొప్ప స్థానాల్లో ఉన్నా కుప్పకూలిపోతారనేది చరిత్ర చెబుతున్న సత్యమని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మీ అందరికీ అండగా ఉంటా - కన్నా లక్ష్మీ నారాయణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ వాల్మీకి బోయల ఆత్మీయ సమావేశం మంగళవారం సత్తెనపల్లి పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ హాజరై ప్రసంగించారు. "కన్నా" మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా చూస్తున్నాం.. ఈ ప్రభుత్వంలో ఒరిగింది ఏమీ లేదు...మీకు చెందవలసిన కార్పొరేషన్ లో నిధులు అన్నింటిని జగన్ తన ఖాతాల్లోకి మలుచుకున్నాడు...వెనుకబడిన కులాల వారికి అండగా ఉండేది అభివృద్ధి జరిగేలా చూసేది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని... మీ సమస్యలన్నిటిని కూటమి ప్రభుత్వం రాగానే త్వరలోనే పరిష్కరిస్తానని... లక్ష్మీనారాయణ వారికి హామీ ఇచ్చారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ బోయ వాల్మీకి కార్పొరేషన్ కి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ బోర్డర్ చెక్ పోస్ట్‌ను సందర్శించిన శ్యాం ప్రసాద్



మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం విజయపురిసౌత్ ఇంటిగ్రేటెడ్ బోర్డర్ చెక్ పోస్ట్ ను మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసారానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం విజయపురిసౌత్ ఇంటిగ్రేటెడ్ బోర్డర్ చెక్ పోస్ట్ ను మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని వీడియో నిఘాలో సరిగ్గా తనిఖీ చేసి, సీజ్‌లను ఇఎస్ఎంఎస్ పోర్టల్‌లో నివేదించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వాహనాల రాకపోకలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని సూచించారు.ద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని వీడియో నిఘాలో సరిగ్గా తనిఖీ చేసి, సీజ్‌లను ఇఎస్ఎంఎస్ పోర్టల్‌లో నివేదించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వాహనాల రాకపోకలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# సేవా కార్యక్రమాల్ని అందరూ ప్రోత్సహించాలి



గురజాల, మేజర్ న్యూస్ : సేవా కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలి అని లక్ష్మారెడ్డి అన్నారు. గురజాల శ్రీ పాటి పాటమ్మ అమ్మ వారి దేవాలయంలో వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాథలకు, యాచకులకు, స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఫౌండేషన్ యొక్క సేవా కార్యక్రమాలకు అభినందిస్తూ గురజాల మండలం చర్లగుడిపాడు వాస్తవ్యులు శివతేజ లైటింగ్ అండ్ డెకరేషన్ ప్రొప్రైటర్ అంబిరాజు మంగళవారం అన్నదాన కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యనమల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సేవ చేసే వారిని అందరూ అభినందించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి, కనకం హనుమంతరావు, అజీస్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మికి నివాళులర్పిస్తున్న శోభారాణి



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు ఇంట మంగళవారం నాడు విషాదం చోటు చేసుకుంది. శ్రీనివాసరావు భార్య లక్ష్మీ (45) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మారెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి లక్ష్మీ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి శ్రీనివాసరావును ఓదార్చారు ధైర్యంగా ఉండాలని పలు సూచనలు ఇచ్చారు. ఈమె వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, మర్రి రాజ్ కుమార్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుమంత్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు రాజారెడ్డి,మాజీ పిహెచ్సి చైర్మన్ బోడపాటి రామకృష్ణ,సిద్ధయ్య,కాయితీ రవి కృష్ణారెడ్డి, థామస్ తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని సత్తెనపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఏ థౌషీద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం సత్తెనపల్లి తాలూకా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోని డా,, కొంగర శ్రీకాంత్ పర్యవేక్షణలో కొనాక్ డయాగ్నోస్టిక్ సత్తెనపల్లి వారి సౌజన్యంతో ఉచిత రక్తపరీక్షలు, ఆరోగ్య పరీక్ష శిబిరం ఏర్పాటు చేసారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఏ థౌషీద్ హుస్సేన్, 2వ అదనపు సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ ప్రారంభించారు. అనంతరం బార్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ... న్యాయవాదులు, గుమస్తాలు, నాలుగు కోర్టుల సిబ్బంది, కాక్షిదారులు, పోలీస్ సిబ్బంది అందరూ ఈయొక్క సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు పాటిబండ్ల రవి, మన్నెం వెంకటేశ్వరావు, తాల్లూరి విజయ్, భరత్, సీనియర్ సివిల్ కోర్టు ఎ పీపీ బగ్గి నరసింహారావు, న్యాయవాదులు గుజ్జర్లపూడి మార్క్ రావు, దివ్వెల శ్రీనివాసరావు, సందేపోగు బాబురావు, చావల బాల కోటయ్య, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి, అన్నెం వెంకట కృష్ణరెడ్డి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సూరే వీరయ్య, రాజవరపు నరసింహారావు, బొక్క సంగీత రావు, గుజ్జర్లపూడి సురేష్ బాబు, కూచిపూడి పూర్ణయ్య, గుమస్తాలు మర్రి నరసింహారావు, వలేటి రవి, గేరా రమేష్, నాలుగు కోర్టుల సిబ్బంది, కాక్షిదారులు ఉచిత రక్త పరీక్షలు చేయించుకున్నారు.

## దాహార్తిని తీరుస్తున్న దరువూరి



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో డి.ఎన్.ఆర్ ఫౌండేషన్ పేరుతో కార్యక్రమాలు చేపట్టారు ప్రముఖ కాంట్రాక్టర్ దరువూరి నాగేశ్వరరావు. వేసవిలో ఎండ త్రీవత నుంచి ఉపశమనం పొందడానికి ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చడానికి పట్టణంలోని అమరావతి బస్టాప్ వద్ద, ఇరుకుపాలెం







గ్రామ కూడలి వద్ద మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా నియోజక వర్గ వ్యాప్తంగా మంచినీటి కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నాలుగు వాటర్ ట్యాంకులను ఏర్పాటు మంచి నీటిని సరఫరా చేస్తున్నారు.కాగా దరువూరి నాగేశ్వరరావు ఒక కాంట్రాక్టర్ గా స్థానిక ప్రజలందరికీ సుపరిచితులే. అంగ బలం అర్థబలం ఉన్న వ్యక్తే అయినా ఇప్పటివరకు రాజకీయంగా ఎలాంటి అడుగు వేయలేదు. అయితే ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే రానున్న రోజుల్లో రాజకీయాల్లో కూడా కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు మద్దతుగా నిలిచి పార్టీలో ఎలాంటి పదవి లేకపోయినా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. టిడిపి ఎన్నికల ప్రచారానికి అండదండలు అందిస్తున్నారు. ప్రస్తుతానికి డి.ఎన్.ఆర్ ఫౌండేషన్ ప్రారంభించి విద్యా, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలపై దృష్టి సారించి తన సేవలను అందించాలన్న ఆలోచనతో సాగుతున్నట్టు తెలుస్తుంది.

# సంక్షేమాన్ని వివరిస్తూ...ఆప్యాయంగా పలకరిస్తూ



మంగళగిరి,మేజర్ న్యూస్: వైఎస్సార్సీపీ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఉదయం నుండి రాత్రి వరకు ప్రజలతో మమైకమవుతు గత ఐదేళ్ళ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మంగళగిరి నగర పరిధిలోని 24వ వార్డు లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వార్డు లోని ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తూ, అందరిని ఆప్యాయంగా పలకరిస్తున్న లావణ్యకు స్థానిక మహిళలు అడుగడుగు నా హారతులతో, పూలతో నీరాజనాలు పలికారు.ఈ సందర్భంగా మురుగుడు లావణ్య మాట్లాడుతూ గత ఐదేళ్లలో గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనతో ఎన్నో సంక్షేమ పథకాలను పొం దాం, మరెన్నో అభివృద్ధి పనులకు వైయస్ఆర్సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మళ్లీ ఇటువంటి సంక్షేమ పాలన కావాలన్నా.. అవ్వాతాతలకు కాలు కదపకుండా ఇంటి వద్దే పింఛన్ అందాల న్నా..అది మీచేతుల్లో చేతల్లోనే ఉంది..మే 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైయస్ జగన్ నాయకత్వాన్ని గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి సామా జిక భద్రత,బరోసా సంక్షేమానికి, స్వావలంబనకు పెద్దపీట, సమసమాజ స్థాపన చేస్తూ.... అన్ని వర్గాల ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ పాలన సాగుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్సార్సీపీ నాయకులు మురుగుడు సత్యం,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విఐటి - ఏపి విశ్వవిద్యాలయం మరియు న్యూరాలిక్స్ మధ్య అవగాహనా ఒప్పందం



తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి – ఏపి విశ్వవిద్యాలయం మరియు న్యూరాలిక్స్ మధ్య కృత్రిమ మేధస్సు (ఏ)) పరిజ్ఞానం మరియు పరిశోధనను అభివృద్ధి చేయడానికి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. న్యూరాలిక్స్ ఇంక్ అనేది వివిధ పరిశ్రమలకు డిజిటల్ ట్రాన్స్ఫమేషన్ సేవలను అందించే ప్రముఖ. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్టార్టప్. ఈ అవగాహనా ఒప్పందం ద్వారా ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ రంగంలో విద్యార్థులకు ఇంటర్న్షిప్ అవకాశాలు మరియు అధ్యాపకుల కోసం సహకార పరిశోధన, మరియు ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ కార్యకలాపాలను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా న్యూరాలిక్స్ సిఈఓ మరియు వ్యవస్థాపకుడు డాక్టర్ జయరామ్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలుస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను మరింత అందుబాటులోకి మరియు ప్రభావవంతంగా చేయడానికి విఐటి - ఏపి విశ్వవిద్యాలయంతో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ రంగంలో కలిసి పని చేయటానికి సంతోషిస్తున్నామని అన్నారు. ఈ అవగాహనా ఒప్పందం సాంకేతికతకు సంబంధించినది మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలను ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా పరిష్కారాలను వెతికే జ్ఞానాన్ని అందించడం అని తెలియచేసారు. విఐటి – ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్. వి. కోటా రెడ్డిమాట్లాడుతూపరిశ్రమ–అకాడెమియా సహకారం యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటలిజె న్స్లో ప్రాక్టికల్ లెర్నింగ్ అవకాశా లను అందించడానికి న్యూరాలిక్స్ తో భాగస్వామిగా ఉన్నందుకు సంతోషిస్తున్నామని అన్నారు. విఐటి – ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ ముది గంటి మాట్లాడుతూ ఈ సహకా రం ద్వారా రానున్న కాలంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ రంగంలో విద్యార్థులు అగ్రగాములు గా ఎదిగేందుకు ఉపయోగపడుతుందని తెలియ చేసారు. ఈ అవగాహ నా ఒప్పంద కార్యక్రమంలో డాక్టర్ అమీత్ చవాన్ (డైరెక్టర్ ఐ ఐ ఈ సి) డా౹౹ఎ హరి సీత (%ూ×ఽ=% డైరెక్టర్), డాక్టర్ ప్రదీప్ రెడ్డి (డీన్ స్కోప్), డాక్టర్ సుధా ఎలిసన్ మాతే (డిప్యూటీ డైరెక్టర్ ఐ ఐ ఈ సి) మరియు డాక్టర్ సిబి చక్రవర్తి ఎస్ పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



తుళ్లూరు మేజర్ న్యూస్ : అమరావతి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య పడుతుంది అని ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్లు పేర్కొన్నారు సోమవారం రాజధాని ప్రాంతం తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామం నుండి ఇరువురు అభ్యర్థుల రోడ్ షో కొనసాగింది ఉదయం ఏడు గంటలకు పెదపరిమి గ్రామంలో తెనాలి శ్రావణ్ కుమార్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ టిడిపి నాయకులు తో కలిసి పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. పెదపరిమి నెక్కల్లు అనంతవరం వడ్డమాను బోరుపాలెం దొండపాడు గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్ షో కొనసాగింది కార్యకర్తలలో నూతన ఉత్సాహం ఉప్పొంగింది ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో శ్రావణ్ కుమార్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూసూపర్ సిక్స్ పథకాలతో బడుగు బలహీన వర్గాలకు పేదలకు మేలు చేకూరుతుందనిచెప్పారు.అమరావతినిర్మాణం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర సమగ్రా భివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో టిడిపి నాయకులు ధనేకుల వెంకట సుబ్బారావు,ఆర్దల సదాశివరావు, భాష్యం శ్రీధర్ మల్లవరపు రాజు నూతనపాటి రామారావు పుట్టి రామచంద్రరావు బాలయ్య దామినేని శ్రీనివాసరావు, తరిగోపుల సాంబశివరావు, ఆరుద్ర సుబ్బారావు గుమ్మా లక్ష్మీనారాయణ కట్టా నరసింహారావు చిలుకూరు వెంకటరెడ్డి దాసరి రంగారావు మద్దినేని రాంబాబు జొన్నలగడ్డ భరత్ జనసేన నాయకులు ఎర్ర గోపు నాగరాజు దాసరి నరసింహారావు కొమ్మ రామారావు గల్లా శంకర్ బిజెపి నాయకులు కంతేటి బ్రహ్మయ్య సరిపూడి సాంబశివరావు చుండు రాంబాబు పెద్ద ఎత్తున మహిళలు నేతలు అమరావతి రైతు మహిళలు ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అభ్యర్థులను గెలిపించేందుకు విస్తృత ప్రచారం చేయాలి: లావు రత్తయ్య



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు క్షేత్రస్థాయి నుండి కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి పనిచేయాలని విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య సూచించారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలోని జనసేన బిజెపి కార్యకర్తలను కలుపుకుని వెళ్లి ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. పల్నాడు ప్రాంత అభివృద్ధి తోపాటు పలనాడు ప్రాంతానికి వరికపూడిశల ప్రాజెక్టు ద్వారా సాగు తాగునీరు అందించే కార్యక్రమాలతో పాటు యువతకు ఉపాధి తదితర అంశాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఎన్డీఏ కి మద్దతిచ్చే ఎమ్మార్పీఎస్ తోపాటు కలిసి వచ్చే సంఘాలతో సమావేశాలు నిర్వహించి అభ్యర్థులు విజయం సాధించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరు అంజయ్య, కోమెరా దుర్గారావు, నేరేటి వీరస్వామి, గుండాల శ్రీనివాసరావు, జనసేన నాయకులు నక్షత్రపు ప్రసాద్, పులి హరి, గుండెబోయిన సాంబశివరావు, బిజెపి నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు నసిర్ ప్రజా దీవెన పాదయాత్ర!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమి విజయమే లక్ష్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ మొదలుపెట్టిన ప్రజా దీవెన పాదయాత్ర సోమవారం 4వ రోజు జనం బ్రహ్మరథం పడుతున్నారు. యాత్ర లో భాగంగా నిన్న రాత్రి 56వ వార్డు లో బస చేసి ఉదయాన్నే 5 గంటలకు బుచ్చయ్య తోట మసీదులో నమాజ్ ముగించుకొని వార్డు లో ఉన్న టీ స్టాల్ దగ్గర టీ టైం విత్ నసీర్ కార్యక్రమంలో ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ, స్థానిక ముఖ్యలను కలుస్తూ ముందుకు సాగుతున్నారు. అనంతరం 4వ రోజు ప్రజా దీవెన పాదయాత్ర 55 వార్డ్ బుచ్చయ్య తోట నుండి పాదయాత్ర ప్రారంభించి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టో వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, వారి సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులతో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, ప్రజా దీవెన పాదయాత్ర బుచ్చయ్యతోట, ఆభరణపేట, మీదగా 56వ వార్డ్ నెహ్రూ నగర్ లో ముగించారు . అనంతరం జనసేన 56 డివిజన్ అధ్యక్షురాలు బిట్రగుంట్ల మల్లిక నివాసంలో బస చేశారు . అక్కడే జనసేన నాయకులు కార్యకర్తలను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో నసిర్ మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి చేసుకుంటేనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుందామని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నసిర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న బ్రహ్మసాని చంద్రశేఖర్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమంతో పాటుగా వైయస్సార్సీపి పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టం ప్రజలకు చేసిన మోసాల గురించి ఆయన వివరించారు. ఐదేళ్లలో 9సార్లు కరెంట్ చార్జీలు జగన్ పెంచాడని నిత్యవసర ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయని పేద ప్రజలను పన్నులతో రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి దోచుకుంటున్నాడన్నారు. దోచుకొని దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న జగన్ రెడ్డిను ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలంతా ఒక్క మాట మీద ఉన్నారన్నారు. రౌడీ రాజ్యం పారదూలి ప్రజలందరూ మళ్లీ ప్రజా రాజ్యం రావడానికి కృషి చేయాలన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రస్తుత ఎమ్మెల్యే లా కాకుండా నా జీవితమంతా మీతో కలిసి ఉంటూ మీ సమస్యలు పరిష్కరించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

# ఎన్నికలు విధులు నిర్వర్తించనున్న అధికారులకు రెండు రోజుల శిక్షణ



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గం -87 ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సహాయ అధికారులకు మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల ఆవరణలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్, గుంటూరు రాజకుమారి గణియా (ఐఏఎస్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. 8 మంది మాస్టర్ ట్రైనర్స్ చేత శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందని, సదరు శిక్షణలో భాగంగా మొదటి రోజు 317 మంది, రెండవ రోజు బుధవారం భాగంగా 346 మంది కి శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. మంగళగిరి నియోజకవర్గ సెగ్మెంట్ 87 లో మొత్తం 663 మంది ప్రిసైడింగ్ అధికారులకు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున ఏ విధంగా విధులు నిర్వర్తించాలో వివరంగా ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. (ఈవిఎం లో పనితీరు) ను గురించి చాలా విశ్లేషణాత్మకంగా ప్రిసైడింగ్ అధికారులకు వివరించారు.

# క్రిమినల్ కేసులు నమోదైన వారు పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎవరిపైన అయినా క్రిమినల్ కేసులు నమోదు అయి ఉంటే వారు తగిన వివరాలతో న్యూస్ పేపర్, టెలివిజన్ లలో 3 దఫాలుగా ప్రకటనలు ఇవ్వాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ %ѕ% ఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎవరిపైన అయినా క్రిమినల్ కేసులు నమోదు అయి ఉంటే వారు తగిన వివరాలతో న్యూస్ పేపర్, టెలివిజన్ లలో 3



దఫాలుగా ప్రకటనలు ఇవ్వాలని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్ ఓకే అయిన తర్వాత ఉపసంహరణ గడువు ముగింపు అనంతరం పేపర్, టివి ల్లో ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్స్ కి ఒక్కరోజు ముందు అభ్యర్థి తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని తెలిపారు. నామినేషన్ ఫారాలతో పాటుగానే నిర్దేశిత డాక్యుమెంట్స్ జత చేయాలని, నామినేషన్ ఫారాలను పూర్తి చేసేప్పుడు ఏ సందేహాలు ఉన్నా జిఎంసిలోని హెల్ప్ డెస్క్ లను సంప్రదించవచ్చన్నారు. నామినేషన్లు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారీ కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందన్నారు. నామినేషన్ దాఖలు కు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని, నామినేషన్ వేసిన రోజు నుండే అభ్యర్థి ఖర్చులు లెక్క వేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఏఆర్ఓ సునీల్, ఏఈఆర్ఓ ప్రదీప్ కుమార్, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ, కె.దివాకర్ రెడ్డి, డి.జానిబాబు (వైఎస్సార్సీపి), సిహెచ్.వాసు (బిఎస్పి), డి.బాలస్వామి , (కాంగ్రెస్) ఖాసిం షాహిద్ (సిపిఎం) పాల్గొన్నారు.

# మాచర్ల నడికుడి హైవే రోడ్డు పనులలో జాగ్రత్తలు పాటించని కాంట్రాక్టర్



మాచర్ల మేజర్ న్యూస్: మాచర్ల నడికుడి మధ్య శ్రీనివాస ఎడిఫైస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన



హైవే రోడ్డు పనులలో భాగంగా గురజాల మండలం అంబాపురం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి సమీపంలో జాగ్రత్తలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దాచేపల్లి మండలం కేసనపల్లి గ్రామానికి చెందిన రాచపల్లి నాగరాజు వ్యక్తిగత పనులపై ద్విచక్రవాహనంతో సోమవారం రాత్రి గురజాల వెళ్లి తిరిగి కేసనపల్లి వెళుతుండగా అంబాపురం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి గుంతలో పడి తీవ్ర గాయాలు పాలయ్యాడు. దీంతో నాగరాజు కుడికాలు నాలుగు ముక్కలైంది. అక్కడ ఎటువంటి జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తుంది. నాగరాజు పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమంగా ఉంది.

# కూటమికి బిగ్ షాక్

పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన కూటమికి బిగ్ షాక్ తగిలింది. అచ్చంపేట మండలంలో టీడీపీ, జనసేన పార్టీలకు పెద్దదిక్కుగా ఉన్న క్రియాశీల నాయకులు వైఎస్సార్సీపీలో చేరారు. అచ్చంపేట మండలంలో టీడీపీకి బలంగా ఉన్న సీనియర్ నాయకుడు లక్ష్మిశెట్టి పార్థసారథి , మలిశెట్టి నాగేశ్వరరావు, అచ్చంపేట మాజీ ఎంపీటీసీ ఏపూరి రాంబాబు తో పాటు జనసేన పెదకూరపాడు నియోజకవర్గ అధికార ప్రతినిధి దేశెట్టి అనంతరామయ్య , జనసేన అచ్చంపేట అధ్యక్షుడు నీలం ప్రసాద్, అచ్చంపేట మండలం జనసేన ఉపాధ్యక్షులు మన్నెం జనార్ధన్ పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మిశెట్టి పార్థసారథి మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ కుటుంబంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో శంకరరావు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జనసేన నుంచి వైఎస్సార్సీపీలో చేరిన దేశెట్టి అనంతరామయ్య మాట్లాడుతూ.. 2019కి ముందు వరకు తాను వైఎస్సార్సీపీలోనే ఉన్నాన్నారు. గత ఎన్నికల సమయంలో జనసేనలో చేరానన్నారు. ఐదేళ్లుగా ఆ పార్టీ కోసం చాలా శ్రమపడ్డానని.. కానీ పెదకూరపాడు సీటు టీడీపీకి దక్కడంతో తమకు ప్రాధాన్యత తగ్గిపోయిందన్నారు. పొత్తులో భాగంగా కూడా కనీస గౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేనలో తనలాంటి వాళ్లు చాలామంది గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో శంకరరావు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అందరం కలిసి పెదకూరపాడులో మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. పూటకో మాట చెప్పే చంద్రబాబు వైఖరితో టీడీపీ కార్యకర్తలు, పవన్ కల్యాణ్ పార్ట్ టైమ్ పాలిటిక్స్ తో జనసేన కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైఎస్సార్సీపీలో సాధారణ కార్యకర్తకు కూడా తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎంతోమంది సామాన్యులకు సీట్లు, నామినేటెడ్ పోస్టులు ఇచ్చి.. సీఎం జగన్ సామాజిక న్యాయానికి సరైన అర్థం చెబుతున్నారన్నారు. గత ఐదేళ్లలో పెదకూరపాడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మరోసారి తనకు అండగా నిలబడి ఆశీర్వదిస్తే.. రాష్ట్రానికే రోల్ మోడల్ గా మారుస్తానన్నారు.

# ప్రకృతిని పీల్చి పిప్పి చేస్తున్న వైసీపీ పెద్దలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'ప్రకృతి సహజ వనరులను ఈ వైసీపీ పెద్దలు పీల్చి పిప్పి చేశారు. ఆ అవినీతి సొమ్ముతో పవన్ కళ్యాణ్ ను ఓడించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. పెదకాకాని మండలం పర్యటనలో భాగంగా కొప్పురావూరు, వెనిగండ్ల, పెదకాకాని ప్రాంతాల్లో పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర గారితో కలిసి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు రోడ్ షో ను మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ఒక నీచ సంస్కృతితో వైసిపి చేస్తున్న కక్కుర్తి రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. ఈసారి పవన్ ను ఓడించడం రాత రాసిన బ్రహ్మ తరం కూడా కాదని అన్నారు. స్థానికంగా నిడమర్రు లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ విస్తరణ పనుల ద్వారా నీటి సమస్య తీరుతుందని, ఆ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే నివాసాలు లేని పేదలను దృష్టిలో ఉంచుకొని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు సెంట్లు స్థలం వచ్చేలా ప్రయత్నాలు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల గారు మాట్లాడుతూ స్థానిక సమస్యలైన నీటి సౌలభ్యం, రైల్వే లైన్ తదితర అంశాలపై పెమ్మసాని గారితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాభివృద్ధికి తమ కృషి ఎప్పుడూ ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును టిడిపి అభ్యర్థులైన ఎంపీగా పెమ్మసాని గారికి, ఎమ్మెల్యే తనకు వేసి గెలిపించాలని సందర్భంగా ఆయన కోరారు. పెమ్మసాని గెలుపు – మాదిగ గెలుపు. పెదకాకాని మండలంలో పర్యటిస్తున్న గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారికి ఎంఆర్పిఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఆయన వెన్నంటి ఉంటూ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా ఇంచార్జ్ కూచిపూడి సత్యం మాదిగ మాట్లాడుతూ ఏపీలో అనేక పార్టీలు పాలన సాగించినప్పటికీ మాదిగల వర్గీకరణకు కృషి చేసింది టిడిపినే అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో టిడిపికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు పెమ్మసాని గెలుపులో మాదిగల పాత్ర కచ్చితంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు మురికిపూడి హృదయ రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకురాలు నంబూరి తబిత మాదిగ, ఎమ్మార్పీఎస్ పొన్నూరు నియోజకవర్గ నాయకులు దేగల బాబు మాదిగ, జాతీయ నాయకురాలు ఆలపాటి కరుణా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పు ,పశ్చిమలో నామినేషన్ల స్వీకరణకు కార్పొరేషన్ లో.ఏర్పాట్లు పూర్తి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు సంబందించి ఈ నెల 18 నుండి నామినేషన్స్ స్వీకరణకు జిఎంసి ప్రధాన కార్యాలయంలో తగిన ఏర్పాట్లు చేశామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ %ట% ఆర్ఓ మాట్లాడుతూ, 2024 సాదారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ మేరకు ఈ నెల 18 (గురువారం) నుండి గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు సంబందించి నామినేషన్ల స్వీకరణకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి కమిషనర్ చాంబర్ లో, పశ్చిమ నియోజకవర్గానికి సంబందించి సిటి ప్లానర్ చాంబర్ లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు తీసుకుంటారని తెలిపారు. నామినేషన్లు వేసే అభ్యర్ధులకు కమిషనర్ చాంబర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో నామినేషన్ ఫారాలు అందించడం, ఫారాలు నింపే అంశాలు తెలియచేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లను ఎన్నికల సంఘం షెడ్యుల్ మేరకు ఈ నెల 18 నుండి 25 వరకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకోవడం జరుగుతుందని, సెలవు రోజుల్లో నామినేషన్లు తీసుకోబోమని తెలిపారు. నామినేషన్ ఫారాలు తీసుకునే సమయంలోనే ప్రతి ఒక్కరికీ చెక్ లిస్టు ఇస్తున్నామని, అందుకు తగిన విధంగా నామినేషన్ ఫారాలు పూర్తి చేసి ఇవ్వడం ద్వారా నామినేషన్లు రిజెక్ట్ కాకుండా ఉంటాయని తెలిపారు. 25 వ తేదీ వరకు అందిన నామినేషన్లను ఎన్నికల కమిషన్ నిర్దేశిత షెడ్యుల్ మేరకు 26వ తేదీ పరిశీలన చేస్తామని, 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. మే 13 న పోలింగ్, జూన్ 6న ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

# రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయం



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గం లో వైసీపీ నాయకులకు మైనార్టీ ఓట్లు అడిగే అర్హత లేదు అని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ ఆలీ అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించారు. గురజాల నియోజకవర్గనికి కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత ముస్లింలను పట్టించుకోకపోగా ముస్లిం పై దాడులు చేయించారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలందరూ కాసుమహేష్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని ముస్లింలకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా గురజాల నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ బంధువు లాగా గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముస్లిం మైనార్టీ సోదరులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, సంక్షేమం పరంగా ప్రభుత్వం ఇచ్చే ప్రతీ సంక్షేమ పథకాన్ని ముస్లిం మైనార్టీ సోదరులకు అందిస్తూ వారు కూడా స్వయంగా అతని సొంత నిధులతో ఎన్నో విధాలుగా ఆదుకొని ముస్లిం మైనార్టీ సోదరులకు అండగా నిలిచారు.రంజాన్ తోఫా, పేద ఆడపిల్లలకు దుల్హన్ పథకం, మసీదులు నమాజ్ చదువుకునే ఇమామ్ మోజన్ లకు జీతాలు, ఖభరస్థాన్ల ఆధునీకరణ, మసీదు మరమ్మతులు, హజ్ హౌస్, షాది ఖానా నిర్మాణాలు, మదర్సా నిర్మాణాలు, సబ్సిడీ రుణాలు, మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలు కుట్టుమిషన్లు అందజేయడం ఇటువంటివి 14 రకాల సంక్షేమ కార్యక్రమాలు అందించారు. ఇలా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు యరపతినేని శ్రీనివాసరావు ముస్లింల చిరకాల కోరికైనా హజ్ కి వెళ్లే ముస్లిం సోదరులకు తన సొంత నిధులతో తలా లక్ష రూపాయలు ఇచ్చి 48 మందికి పంపించడం జరిగింది.మరలా రేపు గెలిచిన తర్వాత ఎంతమంది వెళ్లాలనుకుంటే ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇచ్చి పంపించడం, రంజాన్ నెలలో మసీదుల వైట్ వాష్ కి ఎన్ని మసీదులు ఉంటే అన్ని మసీదులకు పదివేలు చొప్పున ఇవ్వడం, పేద అమ్మాయిలకు వాళ్లకు ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయలతో పాటు సొంతంగా 10000 చొప్పున ఇవ్వడం అనేవి తన సొంత నిధులతో మేనిఫెస్టో పెట్టటం మాకు ఎంతో గర్వకారణం గా ఉంది. కాసు మహేష్ రెడ్డికి వైసీపీకి నాయకులకు ముస్లిం మైనార్టీ సోదరులను ఒకటే అడుగుతున్నాం యరపతినేని శ్రీనివాసరావు ఇన్ని కార్యక్రమాలు చేశారు. ఇందులో మీరు ఏ ఒక్కటైనా చేశారా? చేయనప్పుడు మా ఓట్లు అడిగే అర్హత మీకు ఎక్కడ ఉంది? అని సూటిగా అడిగారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి నజీమున్, షేక్ అబ్దుల్లా, షేక్ బషీర్, షేక్ మహబూ, షేక్ షరీఫ్, షేక్ అబ్దుల్లా, షేక్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వ్రతం..ఆచరిస్తే సకల జన్మల పాపహరణం



మంగళగిరి,మేజర్ న్యూస్: శ్రీ సీతారాముల కల్యాణం అంతటా కన్నులపండువగా జరుపుకుంటారు. సీతారాముల కల్యాణాన్ని భక్తులు లోక కల్యాణంగా భావిస్తుంటారు.మిథిలా రాజ్య పాలకుడు జనక మహారాజు తనయ సీతాదేవి. శ్రీరాముడు శివ ధనస్సు విరిచి సీతను వివాహామాడుతాడు. వారి కల్యాణం ఎంతో ఘనంగా జరుగుతుంది. అందుకే త్రేతాయుగం నాటి రామాయణాన్ని వాల్మీకీ రాసి లక్ష వసంతాలు అవుతున్నా ఇప్పటికి సీతారాముల కల్యాణాన్ని భక్తులు తమ ఇంటిలో వివాహ వేడుకలా భావిస్తారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళ సూత్రధారణ, తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణ.. తదితర ఘట్టాలు అంగరంగవైభంగా నిర్వహిస్తారు.మానవాళికి ఆదర్శ దంపతులైన సీతారాముల కల్యాణం చూసినా ఎంతో పుణ్యమని భక్తులు విశ్వసిస్తారు.

**ఏకపత్ని వ్రతుడు...**

శ్రీరాముడు ఏకపత్ని వ్రతుడు. సీతాదేవిని తప్ప పర స్త్రీని ఎరగని యుగపురుషుడు. సీతాదేవికి దూరమయ్యాక రాముడు తల్లడిల్లిపోతాడు. అశ్వమేధ యాగం సందర్భంగా సీతాదేవి విగ్రహంతో యాగం చేస్తాడు.

**పితృ వాక్య పరిపాలన దక్షుడు....**

శ్రీరాముడు మంచి భర్తే కాదు తండ్రి మాట జవదాటని పుత్రుడు కూడా. అందుకే ఆయనకు పితృవాక్య పరిపాలకుడన్న పేరుంది. తండ్రి దశరథునికిచ్చిన మాట కోసం రాజ్యాన్ని, పాలనను త్యజించి వనవాసం చేశాడు. ఎన్ని కష్టాలు వచ్చినా తండ్రి మాటను గౌరవించాలే తప్ప ఎదురు చెప్పవద్దనే నీతి ధర్మాన్ని శ్రీరాముడు బోధించాడు. రాజ్య పాలన కోసం తగువు పెట్టుకోలేదు. తమ్ముళ్లనే రాజ్యం ఏలాలని సూచించాడు. రాముడు వనవాసానికి వెళితే సోదరుడు లక్ష్మణుడు కూడా వెంట ఉన్నాడు. భరతునికీ రాముడంటే ఎంతో గౌరవం, భక్తిభావం. సోదరులంతా ఐక్యంగా ఉన్నారు. ఉమ్మడి కుటుంబాలకు ఆరాధ్యుడు శ్రీరాముడు.

**సకల గుణాభిరాముడు...**

శ్రీరామునికి సకల గుణాభిరాముడనే నామకరణం ఉంది. ఏ కోణం నుంచి చూసినా సద్గుణాలు తప్ప దుర్గుణాలనేవి మచ్చుకైనా కనిపించవు. పితృ వాక్య పరిపాలకుడిగా, ఏకపత్ని వ్రతునిగా, ప్రజాపరిపాలకుడిగా, గురువుగా, సోదరునిగా, తండ్రిగా, యుద్ధ వీరునిగా ఖ్యాతి గడించారు. ఇప్పటికీ రాముడు మంచి బాలుడనే మాట వాడుకలో ఉంది. పరిపాలన దక్షునిగా పేరు సంపాదించారు. ఎవరైనా మంచి పాలన అందిస్తామనే బదులు గ్రామాన్ని రామరాజ్యంగా తీర్చిదిద్దుతామని అంటారు. అంటే రాముని పాలన ఎలా సాగిందో వాల్మీకీ మహర్షి రామాయణంలో చక్కగా కీర్తించారు. వానర సేనకూ రాముడంటే అపారమైన భక్తిభావం ఉంది. సీతాదేవిని దశకంఠుడు అపహరించిన సమయంలో సముద్రంలో రామసేతు నిర్మించి లంకకు దారి చూపింది, అశోకవనంలో ఉన్న సీతమ్మను కనుగొన్నది వానరసేనే. ఇలా రాముడు అందరివాడుగా త్రేతా యుగం నుంచి కలియుగం వరకు ఆదర్శ పురుషుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారు. సత్యాన్ని నమ్ముకుని ప్రపంచాన్ని జయించి సత్యమేవ జయతే అనే సూక్తిని ప్రాచుర్యంలోకి తెచ్చారు.

**విద్యుద్దీపాలతో అలంకరణ...**

శ్రీరామ నవమి సందర్భంగా గుంటూరు జిల్లావ్యాప్తంగా ఉన్న రామాలయాలు,ఇతర ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుద్దీపాలతో కళకళలాడుతున్నాయి. ఆలయాల ఆవరణ లో,ఎదుట చలువ పందిళ్లు వేశారు. మామిడి తోరణాలు కట్టారు. ఆలయాల్లో ఇప్పటికే ప్రత్యేక పూజాకార్యక్రమాలు కొనసాగుతుండగా బుధవారం శ్రీరామనవమి కోసం ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.స్వామివారి కల్యాణానికి ప్రత్యేకంగా పందిరి ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యా లు కల్పించారు.ఆలయాలు విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి.

పానకం.. ప్రత్యేకం..

శ్రీరామ నవమి పర్వదినం రోజున పానకం ప్రత్యేకంగా ఉంటుంది. బెల్లం, మిరియాలు కలిపి పానకం తయారు చేస్తారు.వడ పప్పును ప్రసాదంగా ఆలయాల్లో భక్తులకు అందజేస్తారు.

# చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

గురజాల, మేజర్ న్యూస్ :పలు ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను గురజాల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ టి.బాలకృష్ణ మాట్లాడుతూ గత నెలలో గురజాల పట్టణంలో బాడిస శ్రీనివాసరావు ఇంట్లో లేని సమయంలో సుమారు 5 లక్షల విలువ గల 64 గ్రాముల బంగారం చోరీ అయినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, గురజాల డిఎస్పి పల్లెపురాజు ఆదేశాల మేరకు నిందితుల కోసం గాలింపు చేపట్టగా మంగళవారం మధ్యాహ్నం పులిపాడు అడ్డరోడ్డు వద్ద ముగ్గురు



అనుమానితులను అరెస్ట్ చేసి విచారించిగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. కారంపూడి మండలం మిర్యాల గ్రామానికి చెందిన షేక్ బాబా వలి, తెలంగాణ రాష్టం మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలానికి చెందిన సరికొండ మహేష్, వడ్డె పవన్ పల్నాడు జిల్లాలోని దాచేపల్లిలో 3, మాచర్లలో -1, గురజాలలో -1, తెలంగాణ రాష్టం నాగర్ కర్నూల్ జిల్లా లో ఒక చోరీకి పాల్పడినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 156 ఆరు గ్రాముల బంగారం స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరచనునట్లు తెలిపారు. ఎస్సై లు బి.అనంతకృష్ణ, సౌందర్ రాజన్, ఏఎస్ఐ కోటేశ్వరరావు, కానిస్టేబుల్లు కొండలు, సైదులు, పూర్ణచంద్రరావు, రాజు నేరస్తులను పట్టుకోవడంలో విశేష కృషిని కనబరిచిన వారిని ఉన్నత అధికారులు ప్రశంసించినట్లు తెలిపారు.

# విశ్వకర్మ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు



గుంటూరు,మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో అమరావతి రోడ్ లో తన్వీక ఫంక్షన్ హాలులో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు చేసిన ఆంధ్ర తెలంగాణ లోని ప్రముఖ వ్యక్తులకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాల బ్రహ్మాచారి ఆధ్వర్యంలో అట్టహాసంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా గుంటూరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని ఘనం గా సత్కరించారు ఆయన ఉపన్యాసంలో వైయస్సార్ ప్రభుత్వం కళా సాహిత్య వృత్తి రంగాలలో పనిచేసే వారికి ప్రభుత్వం ఎంతో అండగా ఉందని గుర్తు చేశారు అంతేకాకుండా కళాకారులకు ప్రత్యేక పెన్షన్ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసిందని ఆయన తెలియజేశారు.విశ్వకర్మ సేవా ట్రస్టు ఇలాంటి మంచి కార్యక్రమం చేసినందుకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాల బ్రహ్మాచారిని ప్రత్యేకంగా కొనియాడారు. భవిష్యత్తులో ఈ రంగాలకు వైఎస్ఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు చేసిన వ్యక్తులకు ఆయన చేతుల మీదుగా పురస్కారాలు అందించడం ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాల బ్రహ్మాచారి మాట్లాడుతూ.. ఎంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన అతిరథ మహారథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఉన్నతమైన సమాజంలో భాగస్వామ్ చేయడానికి విశ్వకర్మ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు చెరుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానంగా ఎంతోమంది గొప్ప సేవలు అందిస్తున్న వారికి తగిన గుర్తింపు రావటం లేదని వారిని గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు.. చేపట్టటం మంచి పరిణామం అన్నారు.కార్యక్రమంలో అన్నవరపు రాధాకృష్ణమూర్తి సుదర్శన శర్మ డాక్టర్ నాగరాజు సున్నం మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రూ. 1.68 లక్షల విలువగల సిగరెట్స్ స్వాధీనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : గుంటూరు టౌన్, హౌసింగ్ బోర్డు కాలనీ లో అక్రమంగా అనుమతులు లేని, నిషేధించబడిన సిగరెట్స్ అమ్ముతున్నట్లు విజయ్ అధికారులకు సమాచారం అందింది. దీంతో సమాచారంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుల ఆదేశం మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం. విజిలెన్సు అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి హౌసింగ్ బోర్డు కాలనీ ఫ్లోట్ ప్లాట్ నంబరు 90లో తనిఖీ చేయగా కోవి మాల్యాద్రి అను వ్యక్తి నిషేధించబడిన/ అనుమతు లు లేని ఆరోగ్యానికి హానికరమైన వివిధ బ్రాండ్ ల సిగరెట్స్ అక్రమంగా, ఏ విధమైన బిల్లు లు లేకుండ నిల్వ చేసి అమ్ముచున్నట్టు కనుగొనినారు.

గోల్డ్ ఫ్లాక్ సిగరెట్స్ 2520 ప్యాకెట్స్ విలువ రూ 1,20,000/-

ప్యారిస్ సిగరేట్స్ 300 ప్యాకెట్స్ విలువ రూ 15,000/-

ఎస్సే లైట్స్ సిగరేట్స్ 30 ప్యాకెట్స్ విలువ రూ 4,500/-

ఎస్సే స్పెషల్ గోల్డ్ సిగరేట్స్ 100 ప్యాకెట్స్ విలువ రూ 15,000/-

విన్ సిగరేట్స్ 50 ప్యాకెట్స్ విలువ రూ 2,500/-

మొత్తం సిగరేట్స్ విలువ రూ. 1,68,000/- కలవి స్వాధీన పరచుకొని అక్రమ వ్యాపారము చేయుచున్న కోవి మాల్యాద్రి పై నల్లపాడు పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీహరి రావు, స్థానిక రెవెన్యూ , పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు టీచర్లను కనీసం పట్టించుకోని జగన్ రెడ్డి ప్రభుత్వం: జీవీ ఆంజనేయులు



వినుకొండ పట్టణ మేజర్ న్యూస్ : కరోనా కాలంతో ఆ తర్వాత కూడా రాష్ట్రంలో ప్రైవేటు టీచర్ల కష్టాలను జగన్ రెడ్డి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు. శివశక్తి ఫౌండేషన్ తరఫున వ్యక్తిగత స్థాయిలో తాను చేసినంత సహాయ సహకారాలను కూడా వైకాపా సర్కారు ప్రైవేటు ఉపాధ్యాయులకు అందించలే దని ఆవేదన వ్యక్తం చేశారాయన. గురు సాక్షాత్ పరబ్రహ్మ అన్న పవిత్రస్ఫూర్తిని ఏ మాత్రం గౌరవించని పాలనలో రాష్ట్రం అయిదేళ్లు ఉండడం పెద్దవిషాదంగా పేర్కొ న్నారు జీవీ. మంగళ వారం వినుకొండ గంగినేని కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశంలో జీవీ ఆంజనేయులు, లీలా వతి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికా ర్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకులతో తనకు అవినాభావ సంబంధం ఉందని, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకోగలిగానని తెలిపారు. కరోనా సమయంలో జగన్ ప్రభుత్వం ద్వారా ఎవరికీ సాయం అందలేదని, ఆకలిబాధతో ఎంతోమంది అలమటించారని, ఆస్పత్రుల పాలైతే చికిత్సలు కూడా చేయించుకోలేక ఇబ్బంది పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల డైరెక్టర్లు కూడా ఇబ్బంది పడ్డారన్నారు. అలాంటి సమయం లోనూ పేదల ఆకలి తీర్చే కార్యక్రమాలను అడ్డుకు న్న దుర్మార్గుడు స్థానిక ఎమ్మెల్యే బొల్లా ధ్వజమెత్తారు జీవీ. భోజనాలు సరఫరా చేస్తున్న ఆటోలను కూడా పోలీస్ స్టేషన్ కు తరలించి శునకానందం పొందారని దుయ్యబట్టారు. నిజానికి శివశక్తి కంపెనీ స్థాపించినప్పుడే సంపాదించిన దాంట్లో కొంత దేశం, సమాజం, పేదల కోసం ఖర్చు చేస్తానని శ్రీశైలం మల్లన్నకు మొక్కుకున్నానని తెలిపారు జీవీ. రాజకీయాల్లో ఉన్నా లేకున్నా తనతో పాటు తన కుమారుడు, మనవడు కూడా సేవ చేస్తారన్నారు. భవిష్యత్తులో ఏటా 1000మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఏడాదికి వంద మంది ముస్లిం విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు. గతంలో తాను ప్రధాని మోదీకి ది సిక్రెట్ అనే ఒక పుస్తకం ఇచ్చానని.. రేపు చంద్రబాబు బృందంలో ఎమ్మెల్యేగా మళ్లీ ప్రధాని మోదీని కలిసినప్పుడు దేశవ్యాప్తంగా లీడ్ ఇండియా అమలు చేయాలని కోరుతానని అన్నారు జీవీ. అబ్దుల్ కలాం పెట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భావిభారత పౌరులను ఉత్తమ పౌరులుగా తయారు చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత పవన్ కల్యాణ్ చెప్పినట్లు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా పెత్తఎత్తున ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నారని... ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లలో సగం మంది అటువైపు వెళ్లిపోతారని.. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ముందుగానే 25%మంది కొత్త టీచర్లను నియమించుకోవాలని సరదాగా వ్యాఖ్యానించారు. పవన్ లాంటి మంచి వ్యక్తులు రాష్ట్రానికి కావాలని.. చంద్రబాబుకు తోడుగా నిలబడిన ఆయనను ప్రజలంతా అభినందిస్తున్నారని తెలిపారు జీవీ. అనంతరం మాట్లా డిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సమాజంలో ప్రతి ఉపాధ్యాయుడు, అధ్యాపకుడు వంద మందితో సమానమని వారంతా ఈసారి విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. జీవీ ఆంజనే యులు 15 రాష్ట్రాల్లో వ్యాపారాలు చేస్తూ ఏడాదికి రూ. 75 కోట్ల ఐటీ కడుతున్నా ఏరోజూ తన గొప్పలు చెప్పుకోలేదని, అడ్డదార్లు తొక్కలేదని కితాబిచ్చారు. కానీ అయిదేళ్లుగా వినుకొండలో ఇసుక, మట్టి ఎవరు, ఎప్పుడు అమ్ముకున్నారో ఎమ్మెల్యే బొల్లానే సమాధానం చెప్పాలన్నారు. వినుకొండ చేసుకున్న కర్మ కొద్ది బొల్లా ఎమ్మెల్యే అయ్యారన్న మక్కెన కష్టపడి పైకొచ్చిన వారిని కూడా బొల్లా అతడిలానే అవినీతిపరులు అంటు మాట్లాడటం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ ఐదేళ్లలో బొల్లా స్థిరాస్తి వ్యాపారం చేయడం తప్ప మరొకటి చేయలేదన్నారు. వినుకొండ ప్రజలకు ఏదైనా మేలుచేయాలన్న సంకల్పంతో ఆంజనే యులు టిడ్కో ఇళ్లు తీసుకొచ్చి 90% పూర్తి చేస్తే బొల్లా వాటినీ పాడుబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రజలకు చక్కటి అవకాశం వచ్చిందని.. మంచి వ్యక్తులైన ఆంజనేయులును, రావుని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వారిని గెలిపించడం ద్వారా రాష్ట్ర, వినుకొండ భవిష్యత్తుతో పాటు తమ భవిష్యత్తును కూడా మార్చుకోవాలని సూచించారు

# వైసీపీ కంచుకోటల్ని బద్దలు కొడుతున్న నాగ శ్రీను



వినుకొండ పట్టణ మేజర్ న్యూస్ : మండలంలోని కొప్పుకొండ గ్రామంలో కోల చిన్ని, మరియు కోల అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో 30కుటుం బాలు వైసీపీ పార్టీనీ వీడి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నియోజ కవర్గ సమన్వ యకర్త నాగశ్రీను కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మరికొన్ని రోజుల వ్యవధిలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందని ఈ రాష్ట్రానికి పట్టిన గ్రహ ణం వీడబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ టీడీపీ - జనసేన- బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు మరియు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను అలాగే వినుకొండ మండల పార్టీ అధ్యక్షులు గండికోట మణికంత ,శావల్యాపురం మండల అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్ ,అధికార ప్రతినిధి పారేళ్ళ అభిమన్యు మండల ప్రధాన కార్యదర్శి పోగుల బ్రహ్మం ,యర్రబోతుల రామక్రిష్ణ ,కిషోర్ ,కోల రామంజి మరియు జనసేన- టీడీపీ - బిజెపి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# బెజత్పురంలో తెదేపా మైనార్టీ నాయకుల ప్రచారం



తాడికొండ, మేజర్ న్యూస్ : తాడికొండ మండల పరిధిలోని బెజత్పురం గ్రామంలో టిడిపి మైనార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు తాడికొండ మాజీ ఎంపీపీ షేక్ రిజ్వాన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలను రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు పెద్దపీట వేసి సంక్షేమ కార్యక్రమాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను అందించబోతుంది ప్రతి మహిళ తన కుటుంబ బాధ్యతలో భాగంగా ప్రతి కుటుంబానికి 3 సిలిండర్ ఉచితంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వబోతుందని మహిళలని ఆర్థికంగానూ సామాజికంగానూ గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించబోతుందని ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా తెలుగుదేశం పార్టీ కల్పించబోతుందని ఈ సందర్భంగా గ్రామంలో మైనార్టీ మహిళల్లో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయడం జరిగింది. మైనార్టీలను మోసం చేసిన ఈ రాక్షస ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి అని రేపు జరగబోయే ఎలక్షన్లో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ని భారీ మెజార్టీని తో గెలిపించుకోవాలి మైనార్టీ సంక్షేమాన్ని కోరే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి...జగన్కు హఠావ్....చంద్రబాబుకు బాబు కు బులావ్... అంటు నినాదాలతో బీజాపురం గ్రామం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ ఫరీద్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు నాటక రంగ దినోత్సవం వేడుకలు

గుంటూరు ( సాంస్కృతికం ) మేజర్ న్యూస్ : స్థానిక సంపత్ నగర్ లో మహాకవి కందుకూరి వీరేశలింగం జయంతి పురస్కరించుకొని తెలుగు అటకరంగా దినోత్సవ వేడుకలు మంగళవారం స్వరరాగ సుధా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత కందుకూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు విశ్రాంతఏజీఎం రామచంద్రరావు, గాయకుడు కె.వి సాయి బాబా శర్మ, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పాళ్ల వైసీపీ నుండి 15 కుటుంబాలు టీడీపీలో చేరిక



ఈపూరు మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వానికి బై బై చెప్పి రాబోయే ఎలక్షన్ లో బటన్ నొక్కి జగన్ ని ఇంటికి పంపటానికి ప్రజలందరూ సిద్ధం గా వున్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి అన్నారు.పింఛన్ల పెంపు,సూపర్‌సిక్స్ పథకాలు, కలలకు రెక్కలు వంటి కార్యక్రమాల ద్వారా అక్కచెల్లెళ్లకు కొండంత అండగా నిలుస్తామంటున్న చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని మహిళలంతా ఇప్పటికే నిర్ణయానికి వచ్చేశారని ఆమె అన్నారు.ఈపూరు మండలం ముప్పాళ్లలో వైసీపీకి చెందిన 15 కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు,వారిందరికీ లీలావతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని గ్రామంలో చిన్న పనులు కూడా చేయలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడిన లీలావతి ఎవరెన్ని మాటలు చెప్పినా రాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ చంద్రబాబు మాత్రమే అని నమ్మి పార్టీలోకి వచ్చిన వారందరికీ సమూచితమైన స్థానం కల్పించటం జరుగుతుంది అన్నారు.గత ప్రభుత్వంలో చంద్రబాబు హయంలో వినుకొండ నియోజ కవర్గం అంతా నిర్మించిన పక్కా ఇళ్లు,రహదార్లు,ఏర్పాటు చేసిన మౌలిక వసతులే అందుకు ఉదాహరణగా చెప్పారు.అలాంటి అభివృద్ధే మళ్లీ జరగాలంటే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జీవీని,ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయల్ని భారీమెజార్టీతో గెలిపించాలని ప్రజలందరీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## రైల్‌లో చిన్న పిల్లల సమస్యలపై అవగాహన



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల ఆర్‌పిఎఫ్ కార్యాలయంలో చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు రైల్ లో చిన్న పిల్లల సమస్యలపై అవగాహన కార్యక్రమం పట్టణంలో ని రైల్వే పోలీస్ స్టేషన్ నందు రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ గుంటూరు వారితో పాటు పిడుగురాళ్ల చైల్డ్ హెల్ప్ లైన్ (1098) సేవలు, చిన్న పిల్లల సమస్యలను వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల రైల్వే సీఐ నాగార్జున రావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ నుండి ట్రైన్ ద్వారా చిన్న పిల్లల అక్రమ రవాణాను ఎలా నిరోధించాలో తెలియజేశారు. రైళ్లలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాలు, మందు రవాణా జరగకుండా చిన్నపిల్లలను అక్రమ రవాణా జరగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక ఆటో డ్రైవర్లకు ఆర్పిఎఫ్ సిబ్బందికి తగు జాగ్రత్తలు తెలియపరిచారు. రైళ్ల లో అనుమానితంగా ఎవరైనా చిన్న పిల్లల కిడ్నాప్, లేదా డ్రగ్స్ రవాణా చేస్తున్నారని మీకు అనుమానం వచ్చిన వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎస్ ఐ పి ఎఫ్ సిబ్బంది పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుంటూరు మహిళా సిబ్బంది చైల్డ్ వర్కర్లు హెల్ప్ డెస్క్ నెం.1098 సేవల గురించి వివరించారు బాల కార్మికులు, పిల్లల అక్రమ రవాణా పిల్లల భిక్షాటన మొదలైన వాటిని నిరోధించాలని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పి ఎఫ్ . పి జి ఆర్ ఎల్ ఆర్పిఎఫ్ సిబ్బంది , పి జి ఆర్ ఎల్ లక్ష్మణ్, కేస్ వర్కర్/చైల్డ్ లైన్/గుంటూరు చైల్డ్ లైన్ మహిళా సిబ్బంది పి జి ఆర్ ఎల్ యొక్క ఆటో యూనియన్ సిబ్బంది దాదాపు 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం: జూలకంటి



మాచర్ల మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాచర్ల నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని 28,29వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల పురపాలక సంఘ పరిధిలో ఎంతమంది ముస్లిం మైనారిటీలకు రుణాలు ఇచ్చారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా, విదేశీ విద్య, తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సంబంధిత అంశాలలో శిక్షణ కల్పించి పనిముట్లు సైతం అందించి వారి ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లింలకు మాచర్ల పురపాలక సంఘ చైర్మన్ పదవిని కట్టబెట్టి సముచిత స్థానాన్ని ఇచ్చామన్నారు. ప్రస్తుత పాలకుల కంటే తనకు అవకాశం ఇస్తే మెరుగైన అవకాశాలు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.వార్డులో పర్యటించిన బ్రహ్మారెడ్డికి ముస్లిం మైనార్టీలు బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, ఎనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి,బాబు ఖాన్,నాగూర్ భాష,సైపుల్లు,మైన హుస్సేన్ బాబు, జబ్బారు,మున్న, వలి,బొజ్జ అల్లా బక్షు,నక్షత్రపు ప్రసాద్,మదీన్, లాల,క్రాంతి, కుమార్,వినోద్ కుమార్, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం : పెమ్మసాని, ధూళిపాళ్ల



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఇప్పటివంకు కొనసాగిన విధ్వంసకర రాక్షస పాలనకు చరమగీతం పాడి ఓటు అనే వజ్రాయుధంతో రామ రాజ్యాన్ని స్థాపిద్దామని తిరిగి ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పదంలో నడుపుదామని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పొన్నూరు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం పెదకాకాని మండల పరిధిలోని కొప్పురావూరు వెనిగండ్ల పెదకాకాని గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పొన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ వడ్రాణం మార్కండేయలతో కలిసి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ల నరేంద్ర కుమారులకు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు పెదకాకాని పాతూరు శివాలయం వద్ద జనసైనికులు తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాలతో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఉమ్మడి అభ్యర్దులు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశంపార్టీ అధికారం లో వున్నప్పుడు డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకం కింద 5లక్షల రూపాయలు వరకు పరిమితి వుండేది దానిని ఇప్పటి ప్రభుత్వం 3 లక్షల రూపాయలకు తగ్గించిందన్నారు గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన అభయహస్తం పథకం ఇప్పుడు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి గారు నిర్వీర్యం చేశారన్నారు గతం లో తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు దుల్హన్ పథకం కింద ఎటువంటి ఆంక్షలు లేకుండా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం దానిని లక్ష రూపాయలకు పెంచామని చెప్పి 10వ తరగతి ఉత్తీర్ణత అయితేనే పథకం వర్తిస్తుందని ఆంక్షలు విధించిందన్నారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు మహిళలకు మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇస్తామని తెలియజేశారు పెదకాకాని గ్రామంలో ప్రధానంగా ఉన్న మంచి నీటి సమస్యను తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. పెదకాకాని గ్రామం సర్వ మతాలకు ప్రసిద్ధి చెందిన గ్రామం అని ఒక్క టూరిజం గ్రామం గా అభివృద్ధి చేస్తాము అన్నారు. పెదకాకాని గ్రామంలో మురుగునీరు పోక చాలా ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు అని మీము అధికారంలో రాగానే మురుగునీరు పోవుటకు %జజ% కాల్వలు కటిస్తామని హామీ ఇచ్చిరు పెదకాకాని గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ కల్యాణ మండపలు కట్టిస్తాం అన్నారు. వెనిగండ్ల గ్రామంలో ప్రధానంగా ఉన్న మంచి నీటి సమస్యను ఉన్నది లాం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ను తీసుకొని వచ్చి మంచి నీటి చెరువు పంట పండించుకోవడానికి మంచినీటి చెరువు ప్రక్కన చెరువును వెనిగండ్ల ప్రజలకు మంచినీరు మరియి పంట పొలాలకు నీరు అందించాలి అని ప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు వెనిగండ్ల గ్రామంలో మురుగునీరు పోక చాలా ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు అని మీము అధికారంలో రాగానే మురుగునీరు పోవుటకు %జజ% కాల్వలు కటిస్తామని హామీ ఇచ్చినారు. వెనిగండ్ల గ్రామంలో పశువులు పెంపకం ఎక్కువుగా ఉన్నది అని వాటికీ ఒక్క మినీ పశువుల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని కోరారు తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు.పెదకాకానిలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన పథకాన్ని శివాలయాన్ని టూరిజం సెక్టార్ లోకి తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తామన్నారు పెదకాకాని ముస్లిం సోదరుల కోరిక మేరకు షాది ఖానా నిర్మాణానికి పూనుకుంటామని హామీ ఇచ్చారు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు కూడా కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు ఉపాధి లేని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మండల జనసేన పార్టీ అధ్యక్షులు వీరేళ్ళ వెంకటేశ్వరరావు, దర్శి భాస్కరరావు షేక్ అబ్దుల్ అజీజ్ కోసూరు పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు దుద్దుకూరి బూసి బాబు జయరామిరెడ్డి మోసిన్ బోయపాటి రామ్మోహన్ కుక్కల మల్లికార్జునరావు సింహాద్రి శ్రీనివాస్ రెడ్డి విన్నకోట పూర్ణ పెదకాకాని వెనిగండ్ల గ్రామం తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొనినారు

## అంబటి ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న పొన్నూరు ప్రజలు



పొన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పున ప్రతిష్టించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్సిపి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 1,2,3,30,31 వార్డుల్లో మంగళవారం అంబటి మురళీకృష్ణ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలు హారతులు పూలమాలలు పూల వర్షంతో స్వాగతం పలికారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలను వారికి వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన పునరుద్ధరించేందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో వినూత్న మార్పులు తీసుకురావడం ద్వారా సుభిక్షమైన పాలనను అందించారని ఆయన పేర్కొన్నారు సచివాలయం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరకు పాలనను తీసుకొని పోయి అవినీతిని అంతం చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలో మెరుగుపరిచి ఇంగ్లీష్ విద్యను పేదలకు అందించడంతోపాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్యం అందించడంతోపాటు వైద్యం అనంతరం వారికి ఆదుకునే ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. తెదేపా ప్రభుత్వం హయాంలో మేనిఫెస్టోలో పెట్టిన ఏ హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని తిరిగి ఎన్నికల సమయంలో అనేక అమలు కాని హామీలతో ముందుకు వచ్చిన చంద్రబాబును బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యేగా 25 సంవత్సరాలు పనిచేసిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పొన్నూరు పట్టణానికి చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి అంటూ జరిగితే గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రస్తుతం వైఎస్ఆర్సిపి హయాంలో మాత్రమే జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మంచి జరిగితేనే ఓటు వేయండి అని జగన్ మోహన్ రెడ్డి దమ్ముగా ఓటు అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 12, 13వ వార్డులలో పిన్నెల్లి సతీమణి ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం 12, 13వ వార్డులో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని వివరించారు. సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలకు తెలియజేశారు. అలానే నియోజకవర్గం అభివృద్ధి కొనసాగింపు కోసం పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, నట్టువ రాధాకృష్ణ, మహంకాళి పిచ్చయ్య, వార్డు కౌన్సిలర్ గట్ల అరుణ, కో ఆప్షన్ మెంబర్ అన్నెం అనంత రావమ్మ, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, కళ్యాణి తదితరులు ఉన్నారు.